క్లుప్తంగా

సమస్యలను పరిష్కరించాలి



సిరికొండ: మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కవితను కోరినట్లు తెలంగాణ జాగృతి రూరల్ నియోజకవర్గ కన్వీనర్ సాయిచరణ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్సీని వారు గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నాయకులు సంతోష్, భాస్కర్, మహిపాల్, జయానంద్, గంగాధర్ ఉన్నారు.

గుండారంలో గ్రామసభ



నిజామాబాద్ సిటీ: రూరల్ మండలం గుండారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ లక్ష్మన్‌రావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి గ్రామంలో జరుగుతున్న పనులపై, గ్రామానికి రావల్సిన ఆదాయం, ఖర్చుల వివరాలను వివరించారు. గ్రామంలో డ్రైనేజీలు నిర్మించాలని ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీటీసీ అంకాల గంగాధర్, వీడీసీ అధ్యక్షుడు శేఖర్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలో గురువారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ లక్ష్మన్‌రావు ప్రారంభించారు. ఎంపీటీసీ అంకాల గంగాధర్, సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, ఉపసర్పంచ్ శంకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉమాపతి, ఉపాధ్యక్షుడు నాగశెట్టి గంగాధర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమీర్‌ఖాన్, వీడీసీ అధ్యక్షుడు శేఖర్, కోశాధికారి రాజారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: త్వరలో జరుగనున్న జాతీయస్థాయి సైక్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు మేనేజర్‌గా జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి భూలోకం విజయకాంత్ రావును రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మల్లరెడ్డి, కె దత్తాత్రేయ నియమించారు. ఈసందర్భంగా గురువారం జిల్లా అధ్యక్షుడు జీవీ కృపాకర్‌రెడ్డి, ఒలింపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య ఆయనను అభినందించారు.

కొరట్‌పల్లిలో వైద్య శిబిరం



డిచ్‌పల్లి: మండలంలోని కొరట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ శ్రీనునాయక్ సంచార దంత వైద్యశాల ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వైద్యులు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.

జూ.లెక్చరర్స్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంఘం(నిజామాబాద్ యూ నిట్) క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి లోకం రఘురాజ్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చంద్ర విఠల్, అధ్యక్షుడు నర్సయ్య, కార్యదర్శి నారాయణ, ఉపాధ్యక్షుడు జాఫర్, సంయుక్త కార్యదర్శి సురేష్, కోశాధికారి ప్రసాద్, లావణ్య, ప్రకాశ్, తులసీదాస్, పవనశ్రీ, ప్రిన్సిపాల్ రజియోద్దీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేదల కోసమే సంక్షేమ పథకాలు





నగరంలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా.. క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

నిజామాబాద్ సిటీ: నిరుపేదలకు అండగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలో గురువారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజామాబాద్ నగర ప్రజలు ఎవరైన ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందితే అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధిత బిల్లులతో సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటే వారికి వీలయినంత సహాయాన్ని ప్రభుత్వం నుంచి అందిస్తామన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సదుపాయాలను మెరుగు పరిచి ప్రజలకి ఉచితంగా చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ మేయర్ ఆకుల సుజాత, రెడ్కో మాజీ చైర్మన్ అలీం, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం జాతీయస్థాయి హాండ్ బాల్ ఫెడరేషన్ కప్ టోర్నీకి ఎంపికయిన క్రీడాకారులు ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాను కలిశారు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో ఈ నెలా 9నుంచి టోర్నీ ప్రారంభం కానుంది. జిల్లా నుంచి సుప్రియ, భావన, నిశిత, మనోజ్ఞలు రాష్ట్ర జట్టు తరపున ఆడనున్నారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే సన్మానించారు.

వైకుంఠధామం పనుల పరిశీలన

నగరంలో నిర్మాణంలో ఉన్న వైకుంఠధామాల పనులను ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పరిశీలించారు. ఈ సందర్బంగా సంబంధిత అధికారులతో కలిసి వాటి పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో చర్చించారు. మున్సిపల్ డీఈలు ఆనంద్‌సాగర్, ప్రజారోగ్యశాఖ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది



నగరంలో పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద పార్టీ నాయకులు గురువారం అర్సపల్లి ఆర్వోబీకి రూ.127.50కోట్లు మంజూరు చేసినందుకు పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సేతు బంధన్ పథకం కింద ఆర్వోబీ నిర్మాణానికి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ, ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ అర్వింద్ ధర్మపురికి కృతజ్ఞతలు తెలియజేశారు. కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి దాచుకోవడం, దోచుకోవడం కోసమే పనిచేస్తుందన్నారు. నాయకులు, కార్పొరేటర్లు స్రవంతిరెడ్డి, లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, స్వామి యాదవ్, భరత్ భూషణ్, సుక్క మధు, వినోద్‌రెడ్డి, పోలీస్ శ్రీనివాస్, గిరిబాబు, లక్ష్మణ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ వెంకటేశ్వర్ సేవలు మరవలేనివి



నివాళులర్పిస్తున్న తెయూ అధ్యాపకులు

తెయూ(డిచ్‌పల్లి): ఇటీవల మరణించిన ఉస్మానియా హిందీ విభాగం ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్ హిందీ భాషాభివృద్ధికి చేసిన సేవలు మరవలేనివని తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ కనకయ్య అన్నారు. తెయూ హిందీవిభాగం ఆధ్వర్యంలో గురువారం ఆర్ట్స్ కాలేజ్‌లో ప్రొఫెసర్ వెంకటేశ్వర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



మాట్లాడుతున్న నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

నిజామాబాద్ సిటీ: నుడా(నిజామాబాద్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి) ద్వారా నుడా పరిధిలో గల ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు, సుందరీకరణ పనులు చేపడుతామని నుడా చైర్మన్ సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో గురువారం టీఎస్ బీపాస్, టీఎస్ ఐపాస్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరానికి ధీటుగా నుడా గ్రామాలలో సామాజిక మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. డీపీవో జయసుధ, నుడా సీపీవో శ్యామ్‌కుమార్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, జీపీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం



బూత్ లెవల్ కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

డిచ్‌పల్లి: సీఎం కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని బర్ధిపూర్, ఆరేపల్లి గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ బూత్‌లెవల్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలు సీఎం కేసీఆర్ పాలన వల్ల ఆనందంగా జీవిస్తున్నారని తెలిపారు. సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీ నర్సయ్య, శక్కరికొండ కృష్ణ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అంతరెడ్డి మోహన్‌రెడ్డి, సాయిలు, అమీర్, నర్సయ్య, నీరడి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఆహార భద్రత కార్డులు ఇవ్వాలి



ఏఎస్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: అర్హులకు వెంటనే ఆహార భద్రత కార్డులను ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్‌చేశారు. ఈమేరకు సీపీఐ ఆధ్వర్యంలో ఏఎస్‌వో రవి రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. ఇప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్‌కార్డుపైనే బియ్యం పంపిణీ, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కొత్త కార్డులు ఇవ్వకపోవడంతో అనేకమంది అర్హులు సంక్షేమ పథకాలు నష్టపోవాల్సి వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు వై ఓమయ్య, కె రాజన్న, ఎమ్ సాయిలు, ఎస్ పరశురాం, రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న విద్యుత్ శాఖ అధికారులు

ధర్పల్లి: విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు విద్యుత్‌శాఖ సీజీఆర్‌ఎఫ్ చైర్ పర్సన్ ఈశ్వర్ రావు, టెక్నికల్ మెంబర్ అశోక్, డీఈఈ ఉత్తమ్ తెలిపారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. డిచ్‌పల్లి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పలు సమస్యలను పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. ఫైనాన్సియల్ మెంబర్ కిషన్, భూమారెడ్డి, ఏడీఈ శ్రీనివాస్, ఏఈలు సాయిలు, జగదీష్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలో గురువారం జిల్లా ఎంపీడీవోల సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌లను జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావుఆవిష్కరించారు. అలాగే టీపీటీఎఫ్ ఉపాధ్యా సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జెడ్పీ సీఈవో గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తపస్ ఆధ్వర్యంలో..



డిచ్‌పల్లి: మండలకేంద్రంలో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) క్యాలెండర్‌ను ఎంఈవో రాజగంగారాం ఆవిష్కరించారు. తపస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అజయ్‌కుమార్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎస్‌జీవో జిల్లా అధ్యక్షుడికి సన్మానం



సుభాష్‌నగర్: టీఎస్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్‌ను మహవీర్ శౌర్య దివస్ సందర్భంగా నాయకులు సన్మానించారు. డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగం, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్, జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చిట్టెటి మోహన్‌రావు, దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

భవిత కేంద్రానికి టీవీ వితరణ



ధర్పల్లి: మండల కేంద్రంలోని భవిత కేంద్రానికి గురువారం స్మార్ట్ టీవీని సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన కుంట వివేక్‌రెడ్డి అందజేశారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్ రాజారెడ్డి, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, పీఆర్టీ యూ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సులభరీతిలో బోధించాలి

- ఎంపీపీ గద్దె భూమన్న
- పలు మండలాల్లో కొనసాగిన టీఎల్‌ఎం మేళా



ఘన్‌పూర్ ఉన్నత పాఠశాలలో బోధనోపకరణాలను పరిశీలిస్తున్న ఎంపీపీ గద్దె భూమన్న

డిచ్‌పల్లి: ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా సులభరీతిలో పాఠాలు బోధించాలని ఎంపీపీ గద్దె భూమన్న సూచించారు. మండలంలోని ఘన్‌పూర్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన టీఎల్‌ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలను తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చాలా కష్టపడి బోధనోపకరణాలు తయారు చేశారని అభినందించారు. ఎంఈవో రాజ గంగారం, నోడల్ అధికారి నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండల కేంద్రంలో..



ధర్పల్లిలో మేళాను ప్రారంభిస్తున్న ఎంపీపీ

ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. మేళాను ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. ఉపాధ్యాయుల సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ మేళా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సర్పంచ్ బాలరాజు, తాసిల్దార్ గంగాసాగర్, ఎంపీడీవో నటరాజ్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శంకర్,సావిత్రి, నారాయణ నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ మండలకేంద్రంలో..



మోపాల్‌లో పరికరాలను పరిశీలిస్తున్న అధికారులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్‌ఎం (తొలిమెట్టు) మేళాను తహసీల్దార్ లత, ఎంఈఓ రామారావు ప్రారంభించారు. న్యాయనిర్ణేతలు 12 మంది ఉపాధ్యాయుల అత్యుత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి జిల్లాస్థాయి టీఎల్‌ఎం మేళాకు నివేదించారు. హెచ్‌ఎంలు వెంకటేశ్వర్ రావు, పోశన్న, శ్రీకాంత్, ఉపసర్పంచి రవి తదితరులు ఉన్నారు.

సమాచారం..

నేడు, రేపు అర్చక(ఆగమ) పరీక్ష

నిజామాబాద్ సిటీ: నగరశివారు మాధవనగర్ సాయిబాబా ఆలయంలో నేడు, రేపు (శుక్ర, శనివారాలలో) అర్చక (ఆగమ) పరీక్ష – 2022 నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. 6, 7 తేదీలలో సాయిబాబా ఆలయంలోని కల్యాణ మండపంలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 40 సంవత్సరాలు పైబడిన అర్చకులకు అదే సమయంలో మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుడిపై దాడి సరికాదు

నిజామాబాద్‌అర్బన్/సుభాష్‌నగర్: కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్లికార్జున్ అనే ఉపాధ్యాయుడిపై కొందరు దాడి చేయడం సరికాదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు పీడీఎస్‌యూ, టీపీటీఎఫ్ నాయకులు, యూఎస్‌పీసీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్‌లు గురువారం వేర్వేరుగా మాట్లాడారు. ఉపాధ్యాయుడిపై దాడిని ఖండిస్తున్నామన్నారు.

విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదువుకోవాలని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్ అన్నారు. నగరంలోని గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్ర ఆయుధమన్నారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు .

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,000	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,615		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	30
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
జిర్నుకాయ	25	40	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1–ధమాకా (తెలుగు)–10.50, 01.35, 4.35, 7.25, 10.15

స్క్రీన్–2–అవతార–(తెలుగు)3డీ–1.30,10.25

స్క్రీన్–3– అవతార్–(తెలుగు) (3డీ)– 7.11

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1–వెడ్(మరాఠీ విత్ ఇంగ్లీష్)– 11.40, 6.50,10.00– అవతార్(3డీ)తెలుగు–2.50

స్క్రీన్–2–వెడ్(మరాఠీ విత్ ఇంగ్లీష్)– 3.00 అవతార్(3డీ)–తెలుగు–11.00,6.10,10.10

స్క్రీన్–3–18 పేజీలు–తెలుగు–10.40 7.40

ప్రత్యర్థి –1.40

ధమారా–(తెలుగు)–4.40 10.40

రాజయోగం –(తెలుగు)–10.20

దేవి	ధమాకా
నటరాజ్	కింగ్‌డమ్ ఆఫ్ ది డైనోసార్స్
లలితామహల్	కృషి
శ్రీదేవి	ఎఫ్ఎం–2 డబుల్‌మస్తీ
విజయ్	అవతార్2(3డీ)–(తెలుగు)

కఠిన చర్యలు తీసుకోవాలి



బాల్కొండ: హిందువుల మనోభావాలు దెబ్బతీసేల దేవీదేవతలను దూషిస్తున్న బైరి నరేశ్, రెంజర్ల రాజేశ్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఆ ఇద్దరిపై వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణ, గోపినాథ్, విక్రం పాల్గొన్నారు.

బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేయాలి

బాల్కొండ: నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు వెంటనే పూర్తిచేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలోని నర్సరీని ఎంపీడీవో గురువారం పరిశీలించారు. మొక్కల కోసం విత్తనాలను విత్తాలని సిబ్బందికి సూచించారు. లక్ష్యం మేరా మొక్కలను పెంచాలన్నారు. అనంతరం వైకుంఠ ధామం, డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఎంపీవో సాయిలు, సర్పంచ్ ప్రకాశ్, బీఆర్‌ఎస్ నాయకుడు కమాలకర్ ఉన్నారు.